6MN 5 PG-GNT_6MN 5 PG-GNT.qxd 6/3/2026 1:00 AM Page 1



# గుంటూరు వార్త



## నేటి నుంచి ఏపిపీసెట్ పరీక్షలు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, జూన్2, ప్రభాతవార్త: ఏఎన్‌యులో నేటి నుంచి 8వ తేదీ వరకు ఏపిపీసెట్ దేహదారుఢ్య, క్రీడా నైపుణ్య పరీక్షలు జరుగుతాయని పీసెట్ కన్వీనర్ ఆచార్య పిపిఎస్.పాల్‌కుమార్ తెలిపారు. పీసెట్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. అభ్యర్థులు 100, 800మీ.పరుగు, లాంగ్‌జంప్, హైజంప్‌లో ఒకటి, షాట్‌పుట్ తప్పనిసరిగా చేయాలన్నారు. అలాగే ఎంపిక చేసిన 11గేమ్స్‌లో అభ్యర్థి తనకిష్టమైన గేమ్‌ను ప్రదర్శించాలన్నారు. అర్హులైన అభ్యర్థుల హాల్‌టికెట్‌లను పీసెట్ వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. పురుషులు 4037, మహిళలు 1179 ఈ పరీక్షలకు హాజరుకానున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా బిపిఇడి, డిపిఇడి కోర్సుల్లో ప్రవేశాలకు ఈ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. నేటి షెడ్యూల్ పురుషులకు హాల్ టికెట్ నెంబరు 10001 నుంచి 10715 పరీక్షలు జరుగుతాయన్నారు.

## సిఇ నియామకం వాయిదా...!




ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, జూన్2, ప్రభాతవార్త: ఏఎన్‌యులో సిఇ పదవి భర్తీ వాయిదా పడింది. ఈనెల 31తో సిఇ పదవీకాలం ముగిసింది. ఆయన స్థానంలో కొత్త వారిని నియమించాల్సి ఉంది. 31న ఆదివారం కావడంతో సోమవారం భర్తీ చేస్తారని అంతా భావించారు. కానీ అధికారులు వివిధ పనులలో బిజీగా ఉండటంతో పదవుల భర్తీ జరుగలేదు. దీంతో మంగళవారం ఆ పదవులు భర్తీఅవుతాయని ఆశించినా అధికారులు మొగ్గు చూపకపోవడంతో బుధవారం కోసం ఆశావాహులు ఎదురుచూస్తున్నారు. కాగా కూటమి భాగస్వామిగా ఉన్న ఓ సామాజిక వర్గం ఉద్యోగులు, ఎస్సీ కేటగిరి ఉద్యోగులు తమకు ఏసిఇ పదవి కేటాయించాలని డిమాండ్ చేసినట్లు సమాచారం. ప్రస్తుతం ఏసిఇగా ఉన్న ఎ.వెంకటేశ్వరరావును సిఇగా, నోడల్ ఆఫీసర్‌గా ఉన్న రెడ్డి ప్రకాష్‌ను ఏసిఇగా నియమించే అవకాశాలున్నాయి. ఏదైనా అద్భుతం జరిగితే తప్పా వీరుకాకుండా ఇతరులు పదవులు దక్కించుకునే అవకాశం ఉంది.

అలాగే వర్సిటీలో ఉద్యోగులకు పదోన్నతులు రానున్నాయి. డిప్యూటీ రిజిస్ట్రార్, అసిస్టెంట్ రిజిస్ట్రార్, సూపరింటెండెంట్ పదవుల్లో ఉన్న వారు ఉద్యోగ విరమణ చేశారు. వారి స్థానంలో పలువురు ఉద్యోగులకు పదోన్నతులు రానున్నాయి. పదోన్నతులు పొందిన వారికి బదిలీలు కూడా జరిగే అవకాశం ఉంది. బదిలీలపై ఉద్యోగులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు.

## పారదర్శకంగా "సర్" నిర్వహించాలి

గుంటూరు కల్చరల్,జూన్ 2,ప్రభాతవార్త : ఈనెల 5నుంచి మన రాష్ట్రంలో ప్రారంభం కానున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం పారదర్శకంగా నిర్వహించాలని అర్హులైన ఏ ఒక్కరి ఓటు తొలగించబడకుండా చూడలని అవగాహన సంస్థ నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న వక్తలు విజ్ఞప్తి చేశారు.స్థానిక అరండల్‌పేటలోని అవగాహన సంస్థ కార్యాలయంలో "సర్-ప్రక్రియ-ఓటర్ల అప్రమత్తత" అన్న అంశంపై సమావేశం జరిగింది.ఈ




సమావేశంలో సీనియర్ సిటిజన్స్ నాయకులు ఆర్.వెంకటరత్నం మాట్లాడుతూ ఏపిలో సర్ కార్యక్రమం 5నుంచి ప్రారంభమై సెప్టెంబర్ 22న తుది జాబితా ప్రచురణతో పూర్తవుతుందని కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించగానే పార్టీల హడావిడి ప్రారంభమైందన్నారు.పైకి ధీమాగా ప్రధానపార్టీలన్నీ సర్ ఎక్కడ తమ కొంప ముంచుతుందోనని భయపడుతున్నాయని అప్రమత్తంగా ఉండాలని తమ పార్టీ శ్రేణులను హెచ్చరిస్తున్నాయన్నారు.విశ్రాంత అధికారి పి.వి.సత్యనారాయణ మాట్లాడుతూ కేవలం ఉద్దేశ్యపూర్వక ఓట్ల తొలగింపులే కాదు చేర్పింపులు కూడా ఉంటున్నాయని,సాధారణంగా ఇప్పుడున్న ఓటర్ల జాబితాల్లో 25శాతం వరకు తప్పుల తడకల ఉంటున్నాయని ఇంటింటికి తిరిది పారదర్శకంగా ఓట్లను పరిశీలిస్తే పెద్దఎత్తున తొలగించాల్సినవి,డబుల్ ఎంట్రీలు బయట పడతాయన్నారు.కార్యక్రమంలో ఆర్యసమాజ నాయకులు సూర్యనారాయణ,సంస్థ సభ్యులు ప్రభాకర్ తదితరులు ప్రసంగించారు.

## గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో మహిళా గ్రీవెన్స్



గుంటూరు, మే 2 ప్రభాతవార్త : గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి ఆదేశాల మేరకు గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో మహిళా గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించి మహిళల నుండి వినతులు, అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు టీడీపీ పార్లమెంట్ కమిటీ సభ్యులు పరుచూరి సంజీవరావు గారు, నీలం ప్రసాద్ గారు, గుర్రం ప్రసాద్ గారు, షేక్ అబ్దుల్ రహీం గారు పాల్గొని మహిళల నుండి అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా పలువురు మహిళల నుండి అర్జీలు స్వీకరించారు. మహిళలు తెలిపిన ప్రతి సమస్యను నమోదు చేసుకుని ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి గారి దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఎమ్మెల్యే గళ్ళా మాధవి ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ముఖ్యంగా మహిళల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని వారు పేర్కొన్నారు. మహిళల సంక్షేమం, భద్రత, సాధికారత కోసం ప్రభుత్వం మరియు ప్రజాప్రతినిధులు కట్టుబడి పనిచేస్తున్నారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఇలాంటి గ్రీవెన్స్ కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని, మహిళలు నిర్భయంగా తమ సమస్యలను తెలియజేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అధికార,ప్రతిపక్షాల బలప్రదర్శనకు మాత్రమే పరిమితమవుతున్న చట్టసభలు



గుంటూరు కల్చరల్,జూన్ 2,ప్రభాతవార్త : ప్రజాహిత బాధ్యతల నిర్వహణకు వేదికలు కావాల్సిన చట్టసభలు కొన్నేళ్ళుగా అధికార,ప్రతిపక్షాల మధ్య బలాబలాల ప్రదర్శనకు నెలవులవుతున్నాయని అనవసర వాగ్యుద్దాలు,అర్థం పర్థం లేని రాద్ధాంతాలతో నిష్ఫలంగా మిలిగిపోతున్నాయని అవగాహన సంస్థ విమర్శిస్తుంది.తాము ఓటువేసి గెలిపించిన నాయకులు చట్టసభల్లో తమ తరపున బలంగా గళమెత్తాలని ప్రజలు కోరుకుంటారని ఆర్థిక,సామాజిక అసమానతల నివారణకు ఉపాధి అవకాశాల కల్పనకు పౌరహక్కుల పరిరక్షణకు వారు పాటు పడాలని ఆశిస్తారని అయితే అలా ఏ రాష్ట్రంలోనూ,పార్లమెంట్ ఉభయసభల్లోనూ జరగటం లేదని అవగాహన సంస్థ విమర్శిస్తుంది.అన్ని పార్టీలు సంయమనంతో,పట్టువిడుపుతో వ్యవహరిస్తూ ప్రజాక్షేమమే ధ్యేయంగా పని చేయాలని అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.

## తూర్పు ఎమ్మెల్యే కార్యాలయంలో గ్రీవెన్స్

గుంటూరు విద్య జూన్ 2 ప్రభాతవార్త :గుంటూరు తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే కార్యాలయములో మంగళ వారం ప్రజా దర్బార్ (గ్రీవెన్స్) జరిగింది. నియోజక వర్గములోని అనే కమంది స్థానిక,వ్యక్తిగత సమస్యల మీద పిర్యాదులు అందజేశారు.," ఎమ్మెల్యే నసీర్ అహమ్మద్ హజ్ యాత్రలో ఉన్నందున" ప్రతిరోజూ ఉదయం 10 గంటలనుడి మధ్యాహ్నం 2:30 గంటలవరకు దాసరి రాజా మాష్టారు, కొందరు క్లస్టర్ ఇంచార్జు, సీనియర్ నాయకులతో కలిసి ప్రజా పిర్యాదులను స్వీకరించి,సంభంధిత అధికారులతో మాట్లాడి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు.. మంగళవారం వచ్చిన పిర్యాదుల స్వీకరణలో దాసరి రాజా మాష్టారు తో పాటు, ఎమ్మెల్యే పి ఏ సిద్ధిక్,ప్రసాద్ ల తో పాటు సీనియర్ నాయకులు ఎల్లవుల అశోకు, జమీర్,అన్వర్,చల్లా ప్రసాద్, వంగర ఏడుకొండలు,పిచ్చి రెడ్డి,అల్లం బాజీ, జనసేన నేతలుమాదాసు శేఖర్, గాదె లక్ష్మణరావు, పాలకాయల వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



## 4న ఉచిత మెగా వైద్య శిబిరం

గుంటూరు విద్య జూన్ 2 ప్రభాతవార్త
కృష్ణ హాస్పిటల్స్ ల్యాబ్స్ జనరల్ మల్టీ స్పెషాలిటీ మొదటి వార్షికోత్సవ సందర్భంగా ఈ నెల నాలుగో తేదీ గురువారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని జివిఆర్ కన్వెన్షన్ ప్రక్కన నగరాలు అమరావతి రోడ్డు గుంటూరు నందు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.
ఈ వైద్య శిబిరం నందు బీపీ పరీక్షలు షుగర్ టెస్టులు బీపీ చెకప్ ప్రాథమిక లాబ్ పరీక్షలు ఉచితంగా నిర్వహించబడతాయన్నారు. ఓపి ఉచితమని రక్త పరీక్షలు కూడా ఉచితంగా చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు జరుగుతుందని ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.

## కలెక్టరేట్ హైబ్రిడ్ సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

*- రూ.97.52 కోట్లతో పర్యాటక రంగం అభివృద్ధికి ప్రణాళికలు*

*- సింగపూర్ పర్యటనలో బడా కంపెనీల ఆహ్వానానికి సీఎంఓ సందేశం*

బాపట్ల, జూన్ 2 . ప్రభాతవార్త ప్రతినిధి: ప్రముఖ పర్యాటక ప్రాంతమైన సూర్యలంక బీచ్ అభివృద్ధి, ఆర్థిక వనరుల లభ్యత సామర్థ్యాలపై తక్షణమే సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వి. అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లో పర్యాటక ప్రాంతం అభివృద్ధిపై అధికారులు, కన్సల్టెన్సీ ప్రతినిధులతో ఆయన హైబ్రిడ్ మోడ్‌లో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సూర్యలంక బీచ్‌ను రూ.97.52 కోట్లతో అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేస్తున్న నేపథ్యంలో, పర్యాటక రంగానికి సంపద సృష్టించే శక్తి సామర్థ్యాలు, ఆర్థిక వనరుల లభ్యతను పక్కాగా గుర్తించాలన్నారు. అటవీ శాఖ ఆధీనంలో ఉన్న మడ అడవులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా పర్యాటకులను ఆకర్షించేలా ప్రణాళికలు రూపొందించాలన్నారు.

సింగపూర్ పర్యటన వేళ.. సీఎంఓ నుంచి సందేశం

సూర్యలంక బీచ్ అభివృద్ధికి సంబంధించి సిద్ధం చేసిన డీపీఆర్ సమగ్ర ప్రణాళికలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు అందించనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. వారం రోజుల్లో ముఖ్యమంత్రి సింగపూర్ పర్యటనకు వెళ్తున్నారని, అక్కడ నుంచి బడా కంపెనీలను సూర్యలంక బీచ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఆహ్వానించే అవకాశం ఉందన్నారు. ఇందుకోసం సమగ్ర నివేదిక సమర్పించాలని సీఎంఓ నుంచి సందేశం వచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. ఆర్థిక ఎదుగుదల, సంపద సృష్టించే అంశాలపై ఇక్కడ పైలట్ ప్రాజెక్ట్ ప్రారంభించడానికి ఏర్పాట్లు చేయాలన్నారు. సింగపూర్ ప్రతినిధి బృందం బాపట్ల జిల్లాకు వచ్చే అవకాశం ఉన్నందున అధికారులు పూర్తి వివరాలతో సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. సముద్ర నాచు ఉత్పత్తితో మహిళలకు ఉపాధి చిన్నగంజాం మండలం ఏటిమొగ్గ గ్రామంలో సముద్ర నాచు ఉత్పత్తి వృద్ధిపై సమగ్ర నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచనలను స్ఫూర్తిగా తీసుకుని తీర ప్రాంతంలో సంపద సృష్టించే దిశగా అడుగులు వేయాలన్నారు. సముద్ర నాచు సాగు ద్వారా స్థానిక మహిళలకు పెద్ద ఎత్తున జీవనోపాధి అవకాశాలు కల్పించి, వారి ఆర్థిక ఎదుగుదలకు తోడ్పడాలన్నారు. ప్లాస్టిక్‌పై పూర్తి నిషేధం..బీచ్‌ల వద్ద ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించాలని, దానికి ప్రత్యామ్నాయ మార్గాలను అందుబాటులోకి తేవాలన్నారు.పొట్టి సుబ్బయ్యపాలెం నుంచి పాండురంగాపురం వరకు ఉన్న అన్ని రహదారులను ఏకం చేస్తూ పర్యాటక ప్రాంతాన్ని అభివృద్ధి చేయడమే ప్రధాన లక్ష్యమన్నారు. ఈ సమావేశంలో జిల్లా పర్యాటక శాఖ అధికారి ఆనంద్ సత్యపాల్, కన్సల్టెన్సీ ప్రతినిధి శివతో పాటు వివిధ కన్సల్టెన్సీల ప్రతినిధులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు

## ఆర్యవైశ్యుల అభివృద్ధిలో యువతే కీలకం కావాలి.



గుంటూరు విద్య జూన్ 2 ప్రభాతవార్త : ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో సంపూర్ణ అభివృద్ధి సాధించడంలో యువత ముఖ్య భూమిక పోషించాలని రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి తాడిశెట్టి మురళీమోహన్ సూచించారు. మంగళవారం ఉదయం వికాస్ నగర్ లోని ఒక అతిథి గృహంలో ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షునిగా కండే రాజేష్ నియమితులైన సందర్భంగా ఆర్యవైశ్య సంఘాలు, ఇవివి యువ కళావాహిని సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన అభినందన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ఈవీవీ యువ కళావాహిని అధ్యక్షుడు వెచ్చా కృష్ణమూర్తి అధ్యక్షత వహించారు. తాడిశెట్టి మురళి మోహన్ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ.. రాజేష్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఏపీ ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షునిగా నియమితులైన కండే రాజేష్ మాట్లాడుతూ.. ఆర్యవైశ్యుల అభ్యున్నతే తన ధ్యేయమన్నారు. ఇవివి యువ వాహిని అధ్యక్షుడు వెచ్చా కృష్ణమూర్తి మాట్లాడుతూ..ఆర్యవైశ్యుల అభివృద్ధికి రాజేష్ ఆయువుపట్టుగా నిలవాలని సూచించారు. అనంతరం తాడిశెట్టి మురళీమోహన్ చేతుల మీదగా ఆర్యవైశ్య సంఘాలు కండే రాజేష్ ను ఘనంగా సత్కరించాయి. తొలుత ఆర్యవైశ్య సంఘాల ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసారు. ఆర్యవైశ్యుల ఐక్యత వర్ధిల్లాలంటూ నినాదాలు చేసారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘాల నాయకులు మిట్టపల్లి రాజు, కాంతారావు, నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

## గుంటూరులో పారిశుధ్య, పునరుత్పాదక ఇంధన కార్యక్రమాలను పరిశీలించిన యూనిడో బృందం

గుంటూరు కార్పొరేషన్, జూన్ 2 (ప్రభాత వార్త : సుస్థిర పట్టణాభివృద్ధి, ప్రజారోగ్య పరిరక్షణ, ఆధునిక పారిశుధ్య నిర్వహణలో గుంటూరు నగరపాలక సంస్థ అమలు చేస్తున్న వినూత్న కార్యక్రమాలను యునైటెడ్ నేషన్స్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (యూనిడో) ప్రతినిధులు,



రాష్ట్రంలోని వివిధ నగరపాలక సంస్థలు మరియు మునిసిపాలిటీల కమిషనర్ల బృందం మంగళవారం పరిశీలించింది.ఈ సందర్భం గా గుంటూరు నగరానికి చేరుకున్న పలు ప్రాంతాలలో పర్యటించి పారిశుధ్య పనులు పరిశీలించారు. నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ బృందానికి నగరంలో యూనిడో సహకారంతో అమలు చేస్తున్న పలు వినూత్న కార్యక్రమాల గురించి, ముఖ్యంగా ప్రజారోగ్య పరిరక్షణ, పారిశుధ్య నిర్వహణను మరింత సమర్థవంతంగా చేపట్టేందుకు ఈఆటోల వినియోగం, వాటి ద్వారా చెత్త సేకరణ, శుభ్రత కార్యక్రమాల నిర్వహణ, పర్యావరణ హిత సాంకేతికతలకు ప్రాధాన్యత ఇస్తూ రిజర్వాయర్ల వద్ద ఈఆటోలకు అవసరమైన ఛార్జింగ్ పాయింట్లను ఏర్పాటు చేసిన విధానాన్ని వివరించారు. అనంతరం బృందం ఐపీడీ కాలనీలో డోర్‌టుడోర్ చెత్త సేకరణ విధానాన్ని పరిశీలించింది. ఇంటింటికీ వెళ్లి తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించే విధానం, ప్రజల్లో అవగాహన కల్పించే కార్యక్రమాలు, చెత్త నిర్వహణలో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్న తీరును అధికారులు వివరించారు. ఎన్ఎస్‌కేఎఫ్డీసీ సహకారంతో ర్యాగ్ పికర్స్ కి అందించిన వాహనాలను పరిశీలించారు. తదుపరి సంగం జాగర్లమూడి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ లో ఏర్పాటు చేసిన ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్ పనితీరును పరిశీలించారు. నీటి వనరులపై సోలార్ ప్యానెళ్లను ఏర్పాటు చేయడం ద్వారా విద్యుత్ ఉత్పత్తితో పాటు నీటి ఆవిరీభవనాన్ని తగ్గించే ప్రయోజనాలను కమిషనర్ వివరించారు.కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ డైరెక్టర్ సురభి మాలిక్ గుంటూరు నగరంలో పారిశుధ్య నిర్వహణ, ప్రజారోగ్య పరిరక్షణ, పర్యావరణ అనుకూల కార్యక్రమాల అమలు తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది సమన్వయంతో ప్రజారోగ్య రంగంలో చేపడుతున్న కార్యక్రమాలు ఫలితాలను ఇస్తున్నాయని, భవిష్యత్తులో కేంద్ర ప్రభుత్వం, యూనిడో సంయుక్త సహకారంతో పట్టణాభివృద్ధి, పారిశుధ్యం, పునరుత్పాదక ఇంధన రంగాల్లో మరిన్ని కార్యక్రమాలను అమలు చేసే అవకాశాలు ఉన్నాయని తెలిపారు.




## మాజీ ఎమ్మెల్యే బ్రహ్మ నాయుడు ఇంటికి సీసీఎస్ పోలీసులు..


### - సమాచారం తీసుకొని వెనుదిరిగిన పోలీసులు

నరసరావుపేట, మే 2 ప్రభాతవార్త :వినుకొండ మాజీ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు కోసం హైదరాబాద్ సిసిఎస్ పోలీసులు స్థానికంగా తనిఖీలు నిర్వహించారు. స్థానిక ప్రకాష్ నగర్ లోని 60 అడుగుల రోడ్ లో ఉన్న బ్రహ్మనాయుడు ఇంటికి చేరుకున్న పోలీసులు వివరాలు తెలుసుకున్నారు. తెల్లవారుజామున పట్టణానికి చేరుకున్న వారు స్థానికులు కొందరిని విచారించి మాజీ ఎమ్మెల్యే గురించి సమాచా రాన్ని అడిగారు. ఆయన ఆచూకీ లేకపోవడంతో సిసిఎస్ పోలీసులు తిరిగి వెళ్లిపోయారు. హైదరాబాదు లోని గండిపేట లో దాదాపు రూ. 1500 కోట్లకు పైగా విలువైన ప్రభుత్వ భూమి కబ్జా వ్యవహారానికి సంబంధించి ఆయనపై కేసు నమోదు అయింది . తెలంగాణ ప్రభుత్వం ఈ కేసును సీరియస్ గా తీసుకోవడంతో రెండు రాష్ట్రాల్లోనూ ఈ వ్యవహారం సంచలనంగా మారింది. సిసిఎస్ పోలీసులకు సంబంధించి ఎటువంటి సమాచారం తమకు లేదని స్థానిక పోలీస్ అధికారులు పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు అజ్ఞాతంలో ఉన్నారనే వార్తలతో నరసరావుపేటకు పోలీసుల రాక కలకలం కలిగించింది. మరోవైపు వైయస్సార్సీపి నేతలు బ్రహ్మనాయుడు కు సంపూర్ణ మద్దతును తెలిపారు. ప్రభుత్వ భూమి కబ్జాకు సంబంధించి తమ పార్టీ మాజీ ఎమ్మెల్యే బాధితుడని పేర్కొన్నారు. ఆ భూమికి సంబంధించి కేవలం అగ్రిమెంట్ కు మాత్రమే జరిగిందని. ఎటువంటి కొనుగోలు జరగలేదన్నారు.భూమి అమ్మకానికి పెట్టినటువంటి వారే బొల్ల కుటుంబం నుండి రూ. నాలుగు కోట్ల రూపాయలకు పైగా అడ్వాన్స్ తీసుకున్నారని తెలిపారు. ఈ వ్యవహారంలో వారి కుటుంబం పూర్తిగా మోసపోయిందని జిల్లా వైఎస్ఆర్సిపి వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. జిల్లా టిడిపి నేతలు మాత్రం బ్రహ్మనాయుడు అవినీతికి పాల్పడ్డారని గత కొన్ని రోజులుగా ఆరోపణలు చేస్తున్నారు.




## ప్రమాదవశాత్తు బావిలో పడి ఇంటర్ విద్యార్థి మృతి

సత్తెనపల్లి టౌన్, జూన్ 1 ప్రభాతవార్త :




మండల పరిధిలోని అబ్బూరు గ్రామంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ప్రమాదవశాత్తు ఓ ఇంటర్మీడియట్ విద్యార్థి బావిలో పడి ప్రాణాలు కోల్పోయాడు. సోమవారం సాయంత్రం సంధ్యాసమయంలో జరిగిన ఈ ఘోర ప్రమాదం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.

దాహం తీర్చుకోబోయి అనంత లోకాలకు

స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం అబ్బూరు గ్రామానికి చెందిన బూసి సుదర్శన్ (17) అనే విద్యార్థి సోమవారం సాయంత్రం వేళ గేదెలను కాసేందుకు పొలానికి వెళ్లాడు. ఆ సమయంలో తీవ్ర దాహం వేయడంతో నీరు తాగేందుకు సమీపంలో ఉన్న ఒక వ్యవసాయ బావి వద్దకు వెళ్లాడు. అయితే, దురదృష్టవశాత్తు అక్కడ కాలుజారి అదుపుతప్పి బావిలో పడిపోయాడు. బావి లోతు ఎక్కువగా ఉండటంతో ఊపిరాడక, తీవ్ర గాయాలపాలై ఆ యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. రాత్రి అయినా సుదర్శన్ ఇంటికి రాకపోవడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు, స్థానికులు వెతకగా.. చివరకు బావిలో శవమై తేలడంతో ఈ విషాద ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది.

కన్నీరుమున్నీరవుతున్న కుటుంబ సభ్యులు

చదువుకుంటూనే తల్లిదండ్రులకు ఆసరాగా ఉండేందుకు వెళ్లిన సుదర్శన్ ఇలా అకస్మాత్తుగా మరణించడంతో అతని కుటుంబం దిక్కుతోచని స్థితిలోకి వెళ్ళిపోయింది. చేతికి వచ్చిన కొడుకు కళ్ల ముందే శవమై కనిపించడంతో తల్లిదండ్రుల రోదనలు స్థానికులను కలచివేశాయి. ఇంటర్ చదువుతున్న మంచి క్రమశిక్షణ గల యువకుడు మృతి చెందడంతో అబ్బూరు గ్రామంలో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని, కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు.

## సిఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన నగర కమిషనర్ మయూర్ అశోక్

గుంటూరు కార్పొరేషన్, జూన్ 3 (ప్రభాత వార్త ) : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గుంటూరు జూన్ 3న పివియస్ లలితా హాస్పిటల్ ప్రారంభోత్సవానికి నేపథ్యంలో హెలిప్యాడ్, నేషనల్ హై వే, హాస్పిటల్ ఆవరణ, సభాప్రాంగణం తదితర ప్రాంతాలను పరిశీలించిన నగర కమిషనర్ మయూర్ అశోక్ తీసుకోవాల్సిన చర్యల పై అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గుంటూరు సిఎం రానున్న సందర్భంగా ఏర్పాట్లు పక్కాగా ఉండాలని ఆధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా హెలిప్యాడ్, నేషనల్ హై వే, హాస్పిటల్ ఆవరణ, సభాప్రాంగణం తదితర ప్రాంతాలను అధికారులతో కలిసి పరిశీలించారు. సదరు ప్రాంతాలలో పారిశుధ్యం పక్కాగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటన జరుగే సమయంలో సమీప గ్రామాల ప్రజలు వారి పశువులు రోడ్లపైకి వదలకుండా చర్యలు తీసుకువాలన్నారు. సి.యం భద్రత పరంగా తీసుకోవాల్సిన అంశాల పై పోలీస్ శాఖ వారి సూచనల ప్రకారం చర్యలు చేపట్టాలని నగర పాలక సంస్థ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా సభాప్రాంగణం వద్ద పారిశుధ్య పనుల పై అధికారులు ధ్రుష్టి సారించాలని, సదరు ప్రాంతంలో పారిశుధ్య పరంగా ఎటువంటి సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ప్రజారోగ్యాదికారులను ఆదేశించారు. అన్ని విభాగాల అధికారులు ఎటువంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ పర్యటనలో డిప్యూటీ కమిషనర్ బి. శ్రీనివాసరావు, యం.హెచ్.ఓ డాక్టర్ సురేష్, రెవిన్యూ అధికారులు, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



gnt 7:gnt 7.qxd 6/3/2026 12:50 AM Page 1



## మాజీ ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు ఇంటికి సీసీఎస్ పోలీసులు

### - సమాచారం తీసుకొని వెనుదిరిగిన పోలీసులు



**నరసరావుపేట, మే 2 ప్రభాతవార్త**

వినుకొండ మాజీ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు కోసం హైదరాబాద్ సిసిఎస్ పోలీసులు స్థానికంగా తనిఖీలు నిర్వహించారు. స్థానిక ప్రకాష్ నగర్ లోని 60 అడుగుల రోడ్ లో ఉన్న బ్రహ్మనాయుడు ఇంటికి చేరుకున్న పోలీసులు వివరాలు తెలుసుకున్నారు. తెల్లవారుజామున పట్టణానికి చేరుకున్న వారు స్థానికులు కొందరిని విచారించి మాజీ ఎమ్మెల్యే గురించి సమాచారాన్ని అడిగారు. ఆయన ఆచూకీ లేకపోవడంతో సిసిఎస్ పోలీసులు తిరిగి వెళ్లిపోయారు. హైదరాబాదులోని గండిపేట లో దాదాపు రూ. 1500 కోట్లకు పైగా విలువైన ప్రభుత్వ భూమి కబ్జా వ్యవహారానికి సంబంధించి ఆయనపై కేసు నమోదు అయింది . తెలంగాణ ప్రభుత్వం ఈ కేసును సీరియస్ గా తీసుకోవడంతో రెండు రాష్ట్రాల్లోనూ ఈ వ్యవహారం సంచలనంగా మారింది. సిసిఎస్ పోలీసులకు సంబంధించి ఎటువంటి సమాచారం తమకు లేదని స్థానిక పోలీస్ అధికారులు పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు అజ్ఞాతంలో ఉన్నారనే వార్తలతో నరసరావుపేటకు పోలీసుల రాక కలకలం కలిగించింది. మరోవైపు వైయస్సార్సీపి నేతలు బ్రహ్మనాయుడు కు సంపూర్ణ మద్దతును తెలిపారు. ప్రభుత్వ భూమి కబ్జాకు సంబంధించి తమ పార్టీ మాజీ ఎమ్మెల్యే బాధితుడని పేర్కొన్నారు. ఆ భూమికి సంబంధించి కేవలం అగ్రిమెంట్ కు మాత్రమే జరిగిందని. ఎటువంటి కొనుగోలు జరగలేదన్నారు.భూమి అమ్మకానికి పెట్టినటువంటి వారే బొల్ల కుటుంబం నుండి రూ. నాలుగు కోట్ల రూపాయలకు పైగా అడ్వాన్స్ తీసుకున్నారని తెలిపారు. ఈ వ్యవహారంలో వారి కుటుంబం పూర్తిగా మోసపోయిందని జిల్లా వైఎస్ఆర్సిపి వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. జిల్లా టిడిపి నేతలు మాత్రం బ్రహ్మనాయుడు అవినీతికి పాల్పడ్డారని గత కొన్ని రోజులుగా ఆరోపణలు చేస్తున్నారు.

## సంతగుడిపాడు గ్రామంలో కార్డన్ అండ్ సెర్చ్



**రొంపిచర్ల, జూన్ 2 ప్రభాతవార్త**

మండలంలో సంతగుడిపాడు గ్రామంలో మంగళవారం పోలీసులు కార్డన్ అండ్ సెర్చ్ కార్యక్రమంనిర్వహించారు.నరసరావుపేట డియస్పీఎం.హనుమంతరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో 80మంది పోలీసులు గ్రామంలో అన్ని వీధుల్లో పర్యటించి ముమ్మరంగా సోదాలు నిహ్వించారు.సరైనపత్రాలు,డాక్యుమెంట్లు లేని పలు ద్విచక్ర వాహనాలను,బైకులు,ఆటోలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భంగా డిఎస్పీ హనుమంతరావు మాట్లాడుతూ గ్రామంలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు.వానదారులు తప్పనిసరిగా అన్ని రకాల పత్రాలను కలిగియుండాలనిఅన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా గ్రామంలో అందరూ కలిసి మెలిసి ఉండాలని అన్నారు.గొడవలకు, అవాంచనీయ సంఘటనలకు పాల్పడితే కఠినచర్యలు తీసుకుంటామని హెర్చించారు.అదే విధంగా పిల్లు, విద్యార్థులను గంజాయి,ఖైనీ,గుట్కా,పాన్ వంటి మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సిఐలు, పలువురు ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## చిన్మయరారణ్యానికి స్వామీజీ ఆగమనం



**రొంపిచర్ల, జూన్ 2 ప్రభాతవార్త**

కోటప్పకొండ చిన్మయారణ్య ఆశ్రమం ఆశ్రమ వద్దకు గురుదేవులు చిన్మయానంద మహారాజ్ స్వామీజీలు బుధవారం సాయంత్రం నాలుగు గంటలకు విచ్చేయుచున్నారు. ఈ కార్యమానికి హాజరై జయప్రదం చేయాలని రాష్ట్ర బులియన్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు కపలవాయి విజయకుమార్ కోరారు. కోటప్పకొండ వద్ద యూటీ జంక్షన్ నుండి కొండమీదకు బైక్ ర్యాలీతో వెళ్లి మేధా దక్షిణామూర్తిని దర్శనం చేసు కోవటం జరుగుతుందన్నారు. కోటప్పకొండ సర్కిల్ శివుని బొమ్మ దగ్గర నుండి 500 మంది మహిళల చే ఊరేగింపుగా ఆశ్రమ వద్దకు చేరి. ఆశ్రమమునందు పాదుకాపూజ ఉంటుందని తెలిపారు. స్వామీజీల సందేశం. తదుపరి వచ్చిన భక్తులందరూ భోజనం ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. భక్తులందరూ పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేయవలసినదిగా కోడమైనది. సత్తనపల్లి రోడ్డులో విజయ్ కుమార్ కళ్యాణ్ మండపం వద్ద బస్సులు ఏర్పాటు చేశామన్నారు. మహిళలందరూ పాల్గొనవలసిందిగా కోరారు.ఈ కార్యక్రమ కరపత్రములను రాష్ట్ర బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు కపలవాయి విజయ్ కుమార్ చేతుల మీదుగా విడుదల చేశారు.జరిగినది. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, ఎస్ఎస్ఎన్ కాలేజీ ఉపాధ్యక్షులు బత్తులమురళి, వెంకటేశ్వరరావు,శివ,సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

## బాల పురస్కార అవార్డులకు దరఖాస్తులు ఆహ్వానం

**రొంపిచర్ల,జూన్ 2 ప్రభాతవార్త**

భారత ప్రభుత్వము ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డులు 2026 ప్రకటించినది. వివరాలను ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ పీడీ ఉమాదేవి వివరాలను సోమవారం తెలిపారు. సామాజిక సేవ, సాంకేతిక పరిజ్ఞానం, విద్య,ధైర్యసాసాలు, పర్యావరణం, క్రీడలు, కళలు, సంగీతం, నృత్యం, పెయింటింగ్, నూతన ఆవిష్కరణలు, నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాల విభాగాలలో అవార్డుల అందజేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభను కనబరుస్తున్న భారత సంతతికి చెందిన ఆసక్తిగల గల బాలలు ఈ ఏడాది జులై 31 తేదీ లోపుగా దరఖాస్తులను ఆన్లైన్ ద్వారా పంపించాలని సూచించారు. కేంద్రం నియమించిన కమిటీ ద్వారా పరిశీలించి, ఎంపిక కాబడ్డ బాలలకు ఈ అవార్డులును గౌరవ భారత రాష్ట్రపతి వారిచే జనవరి నెలలో న్యూ ఢిల్లీ నందు ప్రధానం చేయబడును. ఈ అవార్డులు పొందుటకు భారతీయ సంతతికి చెందిన, భారత దేశంలో నివసిస్తున్న బాలలు మరియు ఎవరికైతే 31072026 నాటికి 18 సం++లు నిండని వారు మాత్రమే అర్హులన్నారు.అర్హులైన బాలలు ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డుల కొరకు ఆన్ లైన్ https://awards.gov.in ద్వారా మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి. ఇరతవివముల కొరకు పై తెలిపిన వెబ్ సైట్ ను చూడవలసినదిగా పిడి ఉమాదేవి సూచించారు.

## తెనాలిలో పర్యటించిన ఈ స్వచ్ఛభారత్ మిషన్ ప్రతినిధులు

**తెనాలి మున్సిపాలిటీ జూన్ 2 ,ప్రభాతవార్త**



ఈస్వచ్ఛభారత్ మిషన్ ప్రతినిధులు, మంగళవారం ఢిల్లీ నుండి తెనాలి పురపాలక సంఘానికి విచ్చేశారు.స్వచ్ఛ భారత్ మిషన్ డైరెక్టర్ సురభి మాలిక్ ఐఏఎస్ ,కన్సల్టెంట్ మనోజ్ కుమార్,ఎన్పిఎంయు దీపక్ గోయల్ తదితరులు విచ్చేసి,మున్సిపల్కమిషనర్ రామ అప్పలనాయుడు , ఇతర అధికారులతో కలిసి పట్టణంలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు.సుల్తాన్ బాదులోని శివం అపార్ట్మెంట్ వద్ద చేస్తున్న హోం కంపోస్ట్ ను, పురపాలక సంఘం నిర్వహిస్తున్న ట్రిబుల్ ఆర్ సెంటర్ ను, కంపోస్టు యార్డులో జరుగుతున్న వర్మీ కంపోస్ట్, ఆన్ సైట్ కంపోస్ట్ , ఎస్టిపి ప్లాంట్ వంటివి పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. తెనాలి పురపాలక సంఘంలో జరుగుతున్న పారిశుద్ధ్య నిర్వహణ ,చెత్త తరలింపు, ఎంఆర్ఎఫ్ సెంటర్ల నిర్వహణ వివిధ అంశాలపై అధికారులతో చర్చించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ జాస్తి రామారావు, ఆరోగ్యశాఖ అధికారి మొవ్వ ఏసుబాబు,శానిటరీ ఇన్స్పెక్టర్లు,శానిటరీ సెక్రటరీలు,పురపాలక సిబ్బంది పాల్గొన్నారు.

## లేబర్ గుర్తింపు కార్డుల ద్వారా సంక్షేమ ఫలాలు

### - కార్డుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**నరసరావుపేట, జూన్ 2 ప్రభాతవార్త**

కార్మిక గుర్తింపు కార్డుల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ ఫలాలను అందిస్తుందని, అందుకని ప్రతి కార్మికుడు తప్పనిసరిగా గుర్తింపు కార్డు పొందాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. మంగళవారం స్థానిక మల్లమ్మ సెంటర్ వద్ద సిమెంట్ కార్మికులు, భవన నిర్మాణ కార్మికులకు లేబర్ గుర్తింపు కార్డులను ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ లేబర్ డిపార్ట్మెంట్ ద్వారా కార్మికుల సంక్షేమం ఎలా జరుగుతుందో వివరించారు. లేబర్ గుర్తింపు కార్డు ఉన్న కార్మికులుప్రభుత్వం నుంచి అనేక సంక్షేమ పథకాలను సులభంగా పొందవచ్చు అని అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 18.24 లక్షల మంది కార్మికులు ఉన్నట్లు నమోదైతే వీరిలో దాదాపు 12.8 లక్షల మంది కార్మికులు ఇప్పటికే గుర్తింపు కార్డులు పొందారని వివరించారు. గుర్తింపు కార్డు ద్వారా ఆరోగ్య బీమా రూ.5 లక్షల వరకు, ప్రమాద బీమా రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు, పిల్లలవిద్యాభ్యాసానికి స్కాలర్షిప్‌లు, వృద్ధాప్య పెన్షన్, ప్రసవానికి సహాయం, ఇంటి నిర్మాణానికి సబ్సిడీలు వంటివి ఉన్నాయన్నారు. గత సంవత్సరం రాష్ట్రంలో లేబర్ కార్డు ఉన్న కార్మికులకు మొత్తంగా రూ.1,248 కోట్లు సంక్షేమ నిధులు విడుదల చేయబడ్డాయని తెలిపారు. ముఖ్యంగా సిమెంట్, భవన నిర్మాణ రంగాల్లో పని చేసే కార్మికులు అత్యంత ప్రమాదాలనుఎదుర్కొంటారు. కాబట్టి వారందరూ తప్పనిసరిగా లేబర్ గుర్తింపు కార్డులు తీసుకోవాలని, ఈ కార్డు ఉంటే ఆసుపత్రి చికిత్స, మందులు, ప్రమాదం జరిగినప్పుడు తక్షణం ఆర్థిక సహాయం అందుతుందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక లేబర్ డిపార్ట్మెంట్ అధికారులు, కార్మిక సంఘం నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు బావిలో పడి ఇంటర్ విద్యార్థి మృతి

**సత్తెనపల్లి టౌన్, జూన్ 1ప్రభాతవార్త**

మండల పరిధిలోని అబ్బూరు గ్రామంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ప్రమాదవశాత్తు ఓ ఇంటర్మీడియట్ విద్యార్థి బావిలో పడి ప్రాణాలు కోల్పోయాడు. సోమవారం సాయంత్రం సంధ్యాసమయంలో జరిగిన ఈ ఘోర ప్రమాదం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దాహం తీర్చుకోబోయి అనంత లోకాలకు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం అబ్బూరు గ్రామానికి చెందిన బూసి సుదర్శన్ (17) అనే విద్యార్థి సోమవారం సాయంత్రం వేళ గేదెలను కాసేందుకు పొలానికి వెళ్లాడు. ఆ సమయంలో తీవ్ర దాహం వేయడంతో నీరు తాగేందుకు సమీపంలో ఉన్న ఒక వ్యవసాయ బావి వద్దకు వెళ్లాడు. అయితే, దురదృష్టవశాత్తు అక్కడ కాలుజారి అదుపుతప్పి బావిలో పడిపోయాడు. బావి లోతు ఎక్కువగా ఉండటంతో ఊపిరాడక, తీవ్ర గాయాలపాలై ఆ యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. రాత్రి అయినా సుదర్శన్ ఇంటికి రాకపోవడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు, స్థానికులు వెతకగా చివరకు బావిలో శవమై తేలడంతో ఈ విషాద ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది.

### కన్నీరుమున్నీరవుతున్న కుటుంబ సభ్యులు

చదువుకుంటూనే తల్లిదండ్రులకు ఆసరాగా ఉండేందుకు వెళ్లిన సుదర్శన్ ఇలా అకస్మాత్తుగా మరణించడంతో అతని కుటుంబం దిక్కుతోచని స్థితిలోకి వెళ్ళిపోయింది.చేతికి వచ్చిన కొడుకు కళ్ల ముందే శవమై కనిపించడంతో తల్లిదండ్రుల రోదనలు స్థానికులను కలచివేశాయి. ఇంటర్ చదువుతున్న మంచి క్రమశిక్షణ గల యువకుడు మృతి చెందడంతో అబ్బూరు గ్రామంలో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని, కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు.పోలీసులు తెలిపారు

## డీఎస్సీపై వైసీపీ అసత్య ఆరోపణలు చేస్తోంది

### - టీఎన్ఎస్ఎఫ్



**నరసరావుపేట టౌన్,జూన్ 2 ప్రభాతవార్త**

డీఎస్సీ నియామకాలపై వైసీపీ ఎన్ని కేసులు వేసినా, కూటమి ప్రభుత్వం కేవలం148 రోజుల్లోనే 16 వేలమంది ఉపాధ్యాయులనునియమించి చరిత్ర సృష్టించిందని టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు కూరపాటి హనుమంరావు అన్నారు. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1998లో కేవలం 136 రోజుల్లోనే 36 వేలఉపాధ్యాయపోస్టులను భర్తీ చేసిన ఘనత తెలుగుదేశం పార్టీదే నని గుర్తుచేశారు.కూటమి ప్రభుత్వం రూ.23 లక్షల కోట్ల విలువైన అవగాహన ఒప్పందాలు (ల్నిగేలు)కుదుర్చుకుందని,యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమేగా పనిచేస్తోందని తెలిపారు.యువతకు జరుగుతున్న మేలును చూసి తట్టుకోలేక వైసీపీ నేతలు అసత్య ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు.జాబ్ క్యాలెండర్ పేరుతో జగన్మోహన్ రెడ్డి నిరుద్యోగులతో ఆటలాడుకున్నారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉగాది రోజునే జాబ్ క్యాలెండర్ విడుదల చేసిందని కూరపాటి హనుమంతరావు అన్నారు.కార్యక్రమంలో జిల్లాటిఎన్ఎస్ఎఫ్ నాయకులుచల్ల రవీంద్ర, చినబాబు భార్గవ్ సాయి, సూర్యనారాయణ పాల్గొన్నారు.

## తెనాలిలో గాలి బీభత్సం: విద్యుత్ తీగలపై పడిన ఇంటిరేకులు

**తెనాలి జూన్ 2 ,ప్రభాతవార్త**

కొద్దిపాటి వర్షం, ఈదురుగాలుల ధాటికి తెనాలి కొత్తపేటలోని తహసీల్దార్ కార్యాలయం ఎదురుగా ఉన్న రోడ్డులో ప్రమాదకర ఘటన చోటుచేసుకుంది. సోమవారం కురిసిన వర్షానికి తోడు వీచిన బలమైన గాలుల కారణంగా ఓ ఇంటి పైకప్పుపై ఉన్న ఇనప రేకులు పెకిలించుకుపోయి పక్కనే ఉన్న విద్యుత్ తీగలపై పడ్డాయి. దీంతో ఆ ప్రాంతంలో కాసేపు ఆందోళన నెలకొంది.అదృష్టవశాత్తూ ఈ ఘటనలో ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగలేదు. విద్యుత్ సరఫరాకు కూడా అంతరాయం కలిగింది అని స్థానికులు తెలిపారు.ఇనప రేకులు విద్యుత్ తీగలను తాకి వేలాడుతుండటంతో పెను ప్రమాదం తప్పిందని ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.సమాచారం అందుకున్న వెంటనే విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. ప్రమాదం జరగకుండా ఇనప రేకులను తొలగించే చర్యలు చేపట్టారు.రెవెన్యూ అధికారులు కూడా సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.వర్షాకాలం ప్రారంభం కావడంతో ఇలాంటి ఘటనలు పునరావృతం అయ్యే అవకాశం ఉందని, శిథిలావస్థలో ఉన్న పైకప్పులు, హోర్డింగ్‌లపై అధికారులు దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.



## క్రికెట్ బెట్టింగ్ ముఠా నిర్వాహకుని అరెస్టు



**నరసరావుపేట క్రైమ్, జూన్ 2 ప్రభాతవార్త**

క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తూ పలువురిని మోసం చేసిన కందుకూరి వీర శేఖరా చారి అలియాస్ గోల్డ్ శేఖర్ ను మంగళవారం టూ టౌన్ పోలీసుల అరెస్టు చేశారు. వివరాలను విలేకరుల సమావేశంలో సీ.ఐ సిహెచ్ ప్రభాకర్ తెలియజేశారు. బెట్టింగ్ పేరుతో అమాయక ప్రజల వద్ద నుండి డబ్బులు వసూలు చేస్తూ వారిని మోసం చేసేవాడని సీఐ పేర్కొన్నారు. నకిలీ ట్రేడింగ్ కంపెనీని గోల్డ్‌శేఖర్ తన స్నేహితులైన సావాని రవితేజ, మోర్యవర్ధన్‌రెడ్డి, సావాని లలిత,సులోచన దేవి తో కలిసి ఏర్పాటు చేశారు. ఈ కంపెనీలో పెట్టుబడులు పెడితే ఆరు నెలల్లో డబ్బులు రెట్టింపు అవుతాయని ప్రజలను నమ్మించి మోసం చేశారు. దీంతోపాటు ముఠానిర్వహకుడు గోల్డ్ శేఖర్ పై ఫోక్సో కేసు, రెండు గంజాయి కేసులు, 12 క్రికెట్ బెట్టింగ్ కేసులు ఉన్నాయని సీ.ఐ సిహెచ్ ప్రభాకర్ విరించారు. మహానంది లాడ్జి లో ఉన్న గోల్డ్ శేఖర్ ను అతను భార్య నాగ సులోచన సీఐ ప్రభాకర్ తో పాటు ఎస్.ఐ సౌందర్ రాజన్ తమ సిబ్బందితో వెళ్లి పట్టుకున్నారు. అదుపులో తీసుకున్న వారిని కోర్టులో హాజర పెడుతున్నట్లు తెలిపారు. పరారీలో మోర్య వర్ధన్ రెడ్డి, షేక్ నాగూర్ తదితరులు ఉన్నట్లు సి.ఐ ప్రభాకర్ తెలిపారు. విలేకరుల సమావేశంలో ఎస్సై ఆర్ యస్నా, రైటర్ కరిముల్లా, సైదా,తిరుమల తదితరులు పాల్గొన్నారు.

## ఉష్ణోగ్రతలు పెరిగాయి..ఆరోగ్య సిబ్బంది అప్రమత్తం

### - మండల వైద్యాధికారి నేహ

**కొల్లిపర,జూన్ 2 ప్రభాతవార్త**



ఉష్ణోగ్రతలు పెరిగాయని ఆరోగ్య సిబ్బంది అప్రమత్తం గా ఉండాలని మండల వైద్యాధికారి నేహ అన్నారు.మంగళవారం మండల పరిధిలోని మున్నంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య సిబ్బందితో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నేహ మాట్లాడుతూ ప్రజలకు వైద్య సేవలు అందించే విషయంలో అశ్రద్ధ పనికి రాదన్నారు.చిన్నారులకు తగిన సమయంలో టీకాలు వేయించాలన్నారు.సమావేశంలో ఆరోగ్యవిస్తరణాధికారి నాగరాజు, ఎఎన్ఎమ్‌లు,ఆషా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలి

### - ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఐక్యవేదిక డిమాండ్

**తెనాలి జూన్ 2,ప్రభాతవార్త**




పట్టణంలోని బాలాజీరావు పేట ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఐక్యవేదిక సేవ ట్రస్ట్ కేంద్ర కార్యాలయం నందు, ఐక్యవేదిక అధ్యక్షులు అక్కిదాసు కిరణ్ కుమార్ అధ్యక్షతన, మంగళవారం దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని కోరుతూ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసినటువంటి జస్టిస్ కేజీ బాలకృష్ణన్ కమిటీ వారికి ఐక్యవేదిక ఆధ్వర్యంలో దళిత క్రైస్తవులు పడుతున్నటువంటి సాధక బాధలను వివరించారు. కమిషన్కు సంబంధించినటువంటి ఈమెయిల్ ద్వారా ప్రతి ఒక్కరు కూడా వారి యొక్క విన్నపాలను తెలియజేయవలసిందిగా ఐక్యవేదిక సభ్యుల కోరినారు.ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయవాది పెరికల డానియల్, జై భీమ్ ఫెడరేషన్ అధ్యక్షులు కట్టివరపు దేవానంద్, దళిత నాయకులు ఒంపుగాని గురవయ్య, న్యాయవాది పిల్లి ప్రేమరాజ్, పి.రాజకుమార్,పరస రాజు, గోల సందీప్,షేక్ దుబాయ్ బాబు, కుర్రా యశ్వంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## నందివెలుగు సచివాలయంలో తహశీల్దార్ తనిఖీలు

**తెనాలి జూన్ 2 ,ప్రభాతవార్త**



తెనాలి మండలం నందివెలుగు గ్రామంలోని స్వర్ణ గ్రామ సచివాలయాన్ని తెనాలి మండల తహసిల్దార్ కెవి.గోపాలకృష్ణ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయ సిబ్బంది పనితీరు రికార్డుల నిర్వహణను ఆయన పరిశీలించారు. ప్రజలకు అందించే సేవలను మరింతగా మెరుగుపరిచి,వేగంగా అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సచివాలయానికి వచ్చే ప్రజలతో మర్యాదగా నడుచుకోవాలన్నారు. ప్రజలతో వ్యవహరించే విధానం,సేవలు అందించుటలో మరింత మెరుగ్గా వ్యవహరించాలని, సంబంధిత సిబ్బందికి సూచనలు ఇచ్చారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

**తెనాలి జూన్ 2 ,ప్రభాతవార్త**



మానవత్వమే ధ్యేయంగా ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక చేయూత అందించిన తెలుగుదేశం పార్టీ నాయకులు. తెనాలి పట్టణానికి చెందిన షేక్ సైదా వైద్య చికిత్స కోసం రూ.1,52,810/,తెనాలి మండలం,జగ్గడిగుంట పాలెం గ్రామానికి చెందిన గండికోట రమేష్ వైద్య ఖర్చుల నిమిత్తం రూ.1,21,930/ తెనాలి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్, మాజీ మంత్రి,ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ చొరవ మరియు ప్రత్యేక సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి లెటర్ ఆఫ్ క్రెడిట్ నుంచి ఇద్దరికీ రూ.2,74,740/ మంజూరైంది.ఈ ఆర్థిక సహాయానికి సంబంధించి సోమవారం వారికి 2,74,740/ ల చెక్కులను పార్టీ నాయకులు అందజేశారు.ఆపద సమయంలో ఆదుకున్నందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి,అలాగే ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ కి కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ ఖుద్దూస్, ఐటీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి మల్లవరపు విజయ్,వాకా అర్జున్,రావూరి వందనం,జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

## నీటినాణ్యతను పర్యవేక్షించండి:సిబ్బందితో మున్సిపల్ కమీషనర్

**తెనాలి జూన్ 2 ,ప్రభాతవార్త**



నీటినాణ్యతను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, నీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలని, మున్సిపల్ కమిషనర్ రామ అప్పలనాయుడు సిబ్బందికి సూచించారు. మంగళవారం బుర్రిపాలెం రోడ్డులో గల పురపాలక సంఘ ఘనవ్యర్థాల నిర్వహణ కేంద్రం కంపోస్ట్ యార్డును ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మొవ్వ ఏసుబాబు, ట్రైనీ కమిషనరలతో కలిసి పర్యటించారు. కంపోస్ట్ యార్డ్ లోని సేంద్రియ ఎరువు తయారీ కొబ్బరి పీచు తయారీ, చెత్త తరలింపు వంటి వివిధ అంశాలపై ట్రైనీ కమీషనర్లకు వివరించారు. అనంతరం. వివిఎస్ఆర్ కళాశాల వద్ద గల హెడ్ వాటర్ వర్క్స్ కేంద్రాన్ని పరిశీలించి నీటి సరఫరా నీటి నాణ్యత పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా నీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలని,నీటి యొక్క నాణ్యతను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని సూచించారు. ట్రైనీ కమిషనర్ల బృందం, ఇన్చార్జి అసిస్టెంట్ ఇంజనీర్ భాష సిబ్బంది పాల్గొన్నారు.

## 9న తలపెట్టిన నిరసన కార్యక్రమం జయప్రదం చేయండి



పెదనందిపాడు జూన్ 2 (ప్రభాతవార్త): పేద,మధ్య తరగతి ప్రజల కు భారంగా తయారైన పెట్రోల్ డీజిల్ ధరల పెంపుకు నిరసనగా, ఈనెల 9 వ తేదీన నిర్వహించ తలపెట్టిన ,వామపక్షాల నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని, సి.పి.ఎం. మండల కార్యదర్శి దొప్పలపూడి రమేష్ బాబు కోరారు. మంగళవారం పెదనందిపాడు లోని తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రంలో పార్టీ సీనియర్ నాయకులు కాపు వెంకట సుబ్బారావు అధ్యక్షతన జరిగిన పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నికలకు ముందు పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెంచబోమని నమ్మబలికి, ఎన్నికలు ముగిసిన వెంటనే వాణిజ్య సిలిండర్ ధరను అతి భారీగా పెంచి 3310 రూ.లు చేశారని ,డీజిల్, పెట్రోల్ పై మూడుసార్లు ఐదు రూపాయల పైగా పెంచారని అన్నారు. డీజిల్, పెట్రోల్, గ్యాస్ ధరలు పెరిగిన కారణంగా, నిత్యావసర సరుకులు, హోటల్స్ లో తినుబండారాల ధరలు పెరిగాయని, ఆ కారణంగా పేద ప్రజల పై పై భారం పడిందని అన్నారు. ఉపాధి హామీ కార్మికులు రెండవసారి ఫోటో దిగాలనే నిబంధనను, రద్దు చేయాలని, ఉపాధి హామీ పనికి నిధులు పెంచాలని,పాత బకాయిలు వెంటనే చెల్లించాలని, మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. నల్లమడ ఆధునీకరణకు నిధులు కేటాయించి ,పనులు ప్రారంభించాలని కోరారు. గుంటూరు ఛానల్ పొడిగింపుకు అవసరమైన భూమిని సేకరించేందుకు,వెంటనే నోటిఫికేషన్ ఇచ్చి ,రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని, భూసేకరణకు, కాలువ త్రవ్వకానికి అవసరమైన 350 కోట్లు వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు జంపని రామారావు,ముద్దన వెంకటేశ్వర్లు, ఫణిదపు భువనేశ్వరి పాల్గొన్నారు.

## డీఎస్సీ పై తప్పుడు ప్రచారాలు మానుకోవాలి..

### - మండల పార్టీ అధ్యక్షులు మర్రి



వట్టిచెరుకూరు, జూన్ 2, ప్రభాతవార్త : డిఎస్సి నియామకాల విషయంలో ర్యాంకులు, మార్కులు వెల్లడించలేదంటూ కొందరు చేస్తున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని, వాస్తవాలను వక్రీకరించి యువతను తప్పుదోవ పట్టించే ప్రయత్నమేనని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మర్రి సాంబశివరావు అన్నారు. 2025 జూలై 2న కూటమి ప్రభుత్వం మెగా డీఎస్సీ పరీక్షలను అత్యంత పారదర్శకంగా నిర్వహించిందని వివరించారు. దేశవ్యాప్తంగా ఎస్ఎస్సీ, ఆర్ఆర్బి, హైకోర్టు ఉద్యోగాలకు 100కు పైగా ప్రతిష్టాత్మక పరీక్షలను టీసీఎస్ ఐయాన్ ఆధ్వర్యంలో కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ విధానంలో ఈ పరీక్షలు విజయవంతంగా నిర్వహించినట్లు పేర్కొన్నారు. పరీక్షల భద్రత విషయంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించారని, సిస్టమ్‌లో ముందుగానే ఎన్క్రిప్ట్ చేసిన ప్రశ్నపత్రాలు పరీక్ష ప్రారంభమైన తర్వాత మాత్రమే డీక్రిప్ట్ అయ్యే విధంగా ఏర్పాట్లు చేశారన్నారు. ప్రతి అభ్యర్థికి ప్రశ్నల క్రమం జంబ్లింగ్ రూపంలో అందడం వల్ల పేపర్ లీకేజీ లేదా మాస్ కాపీయింగ్‌కు ఏమాత్రం అవకాశం ఉండదని వెల్లడించారు. డీఎస్సీ పరీక్షలు పూర్తయిన అనంతరం 2025 ఆగస్టు 22న పరీక్ష రాసిన ప్రతి అభ్యర్థి వివరాలు, వారు సాధించిన మార్కులు, ర్యాంకులను అధికారికంగా పబ్లిక్ డొమైన్‌లో విడుదల చేసిందని గుర్తుచేశారు. అభ్యర్థుల నుంచి అభ్యంతరాలు, సూచనలు స్వీకరించి వాటిని సమగ్రంగా పరిశీలించిన తర్వాతే సెప్టెంబర్ 15న తుది ఎంపిక జాబితాను విడుదల చేశారని పేర్కొన్నారు. ఎంపికైన అభ్యర్థులు ఏ జిల్లాలకు కేటాయించబడ్డారో స్పష్టంగా వెల్లడిస్తూ సంబంధిత డీఈఓ కార్యాలయాల్లో సర్టిఫికెట్ల పరిశీలనకు హాజరుకావాలని సూచించిన్నట్లు తెలిపారు. ఇంత పారదర్శకంగా సాంకేతిక భద్రతతో నిర్వహించిన డీఎస్సీ నియామకాలపై నిరాధార ఆరోపణలు చేయడం బాధ్యతారాహిత్యమని ఆరోపించారు. రాజకీయ ప్రయోజనాల కోసం యువతలో అనుమానాలు రేకెత్తించే ప్రయత్నాలను ప్రజలు, నిరుద్యోగ యువకులు నమ్మవద్దని ఈ సందర్భంగా సాంబశివరావు విజ్ఞప్తి చేశారు. డీఎస్సీ నియామకాలు ప్రారంభం నుండి పారదర్శకంగా జరిగాయని చెప్పారు. వాస్తవాలను వక్రీకరించి ఫేక్ ప్రచారాలు చేయడం సరికాదని ఉద్ఘాటించారు.

## పెదనందిపాడు పోలేరమ్మ తల్లికి ప్రత్యేక పూజలు



పెదనందిపాడు జూన్ 2 (ప్రభాతవార్త) పెదనందిపాడు లో పోలేరమ్మ తల్లి తిరునాళ్ళు జరిగే 16 రోజులు అయిన సందర్భంగా మంగళవారం మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని పోలేరమ్మ తల్లికి తలంటు కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పూజారి కొమ్మనబోయిన శ్రీనివాసరావు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. లలితా సహస్రనామ పారాయణము. పోలేరమ్మ తల్లి భక్త భజన సమాజం వారు ప్రత్యేక భజనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బి చెన్నకేశవరావు. సిహెచ్ సత్య హర్ష. సాంబశివరావు .రమేష్. తదితరులు పాల్గొన్నారు.

## మాదిగల పుణ్యక్షేత్ర నిర్మాణానికి అధిక సంఖ్యలో నేతలు పాల్గొనాలి

### ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు బ్రహ్మయ్య మాదిగ.

వట్టిచెరుకూరు, జూన్ 2, ప్రభాతవార్త : ఉద్యమ పురిటిగడ్డ, ప్రకాశం జిల్లా ఇరుముడి గ్రామంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న మాదిగల పుణ్యక్షేత్ర నిర్మాణానికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మాదిగ, మాదిగ అనుబంధ సంఘాల నేతలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, మాన్యశ్రీ ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ పిలుపునిచ్చారు. గుంటూరు నగరంలోని ఆంధ్ర క్రిస్టియన్ కళాశాల ఎదురుగా ఉన్న అంబేద్కర్ భవనంలో మంగళవారం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బ్రహ్మయ్య మాదిగ నాయకత్వంలో నూతన జాతీయ, రాష్ట్ర కమిటీల ఎన్నిక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా బ్రహ్మయ్య మాదిగ మాట్లాడుతూ..నూతన ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులుగా డాక్టర్ నంద్రు నరసింహారావు మాదిగ, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్గా మానికొండ శ్రీధర్ మాదిగ, జాతీయ క్రమశిక్షణ సంఘం చైర్మన్గా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక సభ్యులు గరటయ్య మాదిగలను, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులుగా పానుగంటి షాలెం రాజు మాదిగ, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్గా ఏటుకూరి విజయ్ కుమార్ మాదిగ, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా చిటుపాక ప్రభాకర్ మాదిగ, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా నల్లూరి చంద్రలీల మాదిగ, తదితర నాయకులను జాతీయ, రాష్ట్ర కార్యవర్గంలో ఎన్నుకోవటం జరిగిందన్నారు. వెంటనే నూతన కమిటీలు తమ బాధ్యతలను స్వీకరించి, మన పోరాటాన్ని జాతీయ, రాష్ట్రస్థాయిలో మరింత ఉధృతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో పల్నాడు, మార్కాపురం జిల్లాల అధ్యక్షులు గుండాల నగేష్ మాదిగ, పీటర్ మాదిగ, గుంటూరు జిల్లా కార్యదర్శి డి.బాబురావు మాదిగ, గౌరవ అధ్యక్షులు సిద్దెల ఇశ్రాయేలు మాదిగ, సిటీ అధ్యక్షులు శేషం బాబు మాదిగ, వినుకొండ, వేమూరు నియోజకవర్గ ఇంచార్జ్ లు సుధాకర్ మాదిగ, మోదుకూరు శ్రీను మాదిగ, వర్కింగ్ ప్రెసిడెంట్ జయరాజు మాదిగ, తదితర మాదిగ సోదరులు పాల్గొన్నారు.



## నేడు చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు పూర్తి పోస్టర్ ఆవిష్కరణ..



వట్టిచెరుకూరు, జూన్ 2, ప్రభాతవార్త : గుంటూరు రూరల్ మండలం, ఏటుకూరు బైపాస్ వద్ద గల, ప్రత్తిపాడు నియోజకవర్గ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ సమన్వయకర్త బలసాని కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో చంద్రబాబు నాయుడు వెన్నుపోటుకు రెండేళ్లు పూర్తి సందర్భంగా పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరుగుతుందని ప్రతిపాడు నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త బలసాని కిరణ్ కుమార్ మంగళవారం తెలియజేశారు. ఈ సందర్భంగా బలసాని మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న వెన్నుపోటుకు రెండేళ్లు పూర్తి కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం ఉదయం గం.11లకు జరుగుతుందన్నారు. వెన్నుపోటుకు రెండేళ్లు పేరుతో రాష్ట్రవ్యాప్తంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసనలు మరియు ఆందోళనలకు పిలుపునిచ్చిందన్నారు. ఈ నెల 4న నుండి 12వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు, ర్యాలీలు, ధర్నాలు, ఐదవ తేదీ నుండి 12 వరకు ప్రతి గ్రామంలో, వార్డులోనూ చంద్రబాబు మోసాలను, వైఫల్యాలను ఎండగట్టేలా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో రాక్షస, అరాచక పాలన సాగుతుందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను, మిత్రపక్షాలను నమ్మించి మోసం చేస్తుందని ఆరోపించారు. కావున ప్రత్తిపాడు నియోజకవర్గ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మరియు రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ మరియు మండల, గ్రామ, డివిజన్ స్థాయిలో వివిధ హోదాల్లో ఉన్నవారు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## రైలు కింద పడి వృద్ధుడి మృతి



రేపల్లె, జూన్ 2, ప్రభాతవార్త:గుంటూరు నుండి రేపల్లెకు మంగళవారం ఉదయం 9 గంటల సమయంలో వెళ్తున్న 67249 నెంబరు గల రైలు వేమూరు,పెనుమర్రు రైల్వే స్టేషన్ల మధ్యకు చేరుకునేసరికి గుర్తుతెలియని వృద్ధుడు ఆత్మహత్య చేసుకున్నాడు.15 నిమిషాలపాటు రైలు ఆగిపోయింది.మృతుడి ఆచూకీ తెలిస్తే వెంటనే 9948517274 ఫోన్ నెంబరుకు సమాచారం ఇవ్వాలని రేపల్లె రైల్వే జిఆర్పీ పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## సమిష్టి కృషితో స్వర్ణపురిలో పచ్చదనాన్ని నింపుదాం

### - మునిసిపల్ కమిషనర్ పిన్నిబోయిన పోతురాజు



పొన్నూరు, జూన్ 2,ప్రభాతవార్త: సమిష్టి కృషితో స్వర్ణపురిలో పచ్చదనాన్ని, పరిశుభ్రతను నెలకొల్పుదామని మునిసిపల్ కమిషనర్ పిన్నిబోయిన పోతురాజు పిలుపునిచ్చారు. ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం పట్టణంలోని జీబీసి రోడ్డులోని పలు రహదారులను శుభ్రపరిచారు. చెత్తా చెదారాలను తొలగించారు. కాలువల్లో సిల్ట్ తొలగించి శుభ్రపరిచారు. ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమంలో పట్టణంలోని పౌరులందరూ పాల్గొనాలని కోరారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజలు ముందుకు రావాలన్నారు. కాలువల్లో, రోడ్లపై చెత్తా చెదారాలను పారవేయద్దని వేడుకొన్నారు. మీ ఇంటి ముంగిటకు వచ్చే మునిసిపల్ ట్రాక్టర్లకు, పుష్‌కార్ట్లు కు చెత్తను అందించాలన్నారు. తడి,పొడి,హానికర చెత్తలను వేర్వేరుగా అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రణాళికాధికారి రఘురాం, మునిసిపల్ రెవెన్యూ అధికారి వెంకటేశ్వరరావు, మునిసిపల్ డిఈ వెంకయ్య, నాయకులు ఆకుల సాంబశివరావు, గురుబాలు, షేక్ యాసిన్‌బాబా, లక్ష్మీనారాయణచౌదరి, మాదల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పక్కాగా నిర్వహించాలి

### - తహశీల్దార్ కళ్లెం శ్రీనివాసశర్మ




పొన్నూరు, జూన్ 2,ప్రభాతవార్త: స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌ను బిఎల్వోలు పక్కాగా నిర్వహించాలని తహశీల్దార్ కళ్ళెం శ్రీనివాసశర్మ ఆదేశించారు. చేబ్రోలు తహశీల్దార్ కార్యాలయంలో బిఎల్వోల సమావేశంలో ఆయన పలు సూచనలు చేశారు. బిఎల్వోలు తప్పనిసరిగా ఇంటింటికి తిరిగి ఓటర్ల జాబితాను సరిచూడాలన్నారు. ఈ నెల 15వ తేదీ నుంచి వచ్చే నెల 14వ తేదీ వరకు ఇంటింటి సర్వే పూర్తి చేయాలన్నారు. కొత్త పోలింగ్ స్టేషన్ల ఏర్పాటుకు సంబంధించి జూలై 14వ తేదీ లోపు నిర్ణయం తీసుకోవడం జరుగుతుందన్నారు. 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఓటర్ల తుది జాబితా సెప్టెంబరు 22వ తేదీన ప్రచురించడం జరుగుతుందన్నారు. ఓటర్ల జాబితాలో మృతి చెందినవారి ఓట్లు, డబుల్ ఎంట్రీలను, శాశ్వితంగా వలస వెళ్ళిన వారి ఓట్ల తొలగించాలన్నారు. అందుకు సంబంధించిన అన్నీ పత్రాలను జత చేయాల్సి ఉంటుందన్నారు. ఓటర్ల జాబితాలో నిర్లక్ష్యం వహిస్తే ఎన్నికల కమిషన్ తీసుకునే చర్యలకు బాధ్యులవుతారని హెచ్చరించారు. సమావేశంలో నియోజకవర్గ కంప్యూటర్ ఆపరేటర్ సయ్యద్ లాల్, డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాసరావు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ పెరుగు శ్రీనివాసరావు, ఎలక్షన్ సీనియర్ అసిస్టెంట్ కోటయ్య తదితరులున్నారు.

## నేడు విజ్ఞాన్స్‌లో గూగుల్ ఏఐ ల్యాబ్ ప్రారంభోత్సవం




పొన్నూరు, జూన్ 2,ప్రభాతవార్త: ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంలో విద్యార్థులను ప్రపంచస్థాయి నైపుణ్యాలతో తీర్చిదిద్దే దిశగా విజ్ఞాన్స్ యూనివర్సిటీ మరో కీలక ముందడుగు వేసింది. గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో అడ్వాన్స్‌డ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో జెమిని ఎంటర్‌ప్రైజ్ ఫర్ ఎడ్యుకేషన్ సహకారంతో ఏర్పాటు చేసిన గూగుల్ ఏఐ ల్యాబ్‌ను నేడు ప్రారంభిస్తున్నట్లు వర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ కేవీ క్రిష్ణకిషోర్ తెలిపారు. గూగుల్ ఏఐ ల్యాబ్‌కు సంబంధించిన అన్ని ఏర్పాటు పూర్తయ్యాయని ఆయన తెలిపారు. విద్యార్థుల్లో ఆవిష్కరణాత్మక ఆలోచనలు, పరిశోధనా సామర్థ్యాలు, సాంకేతిక నైపుణ్యాల అభివృద్ధి, పరిశ్రమలతో అనుసంధానం పెంపొందించడమే ఈ కేంద్రం ప్రనధాన లక్ష్యమని వివరించారు. . విజ్ఞాన్స్ యూనివర్సిటీ విద్యార్థులకు ప్రపంచస్థాయి విద్య, పరిశోధన, ఆవిష్కరణ అవకాశాలను అందించేందుకు నిరంతరం కృషి చేస్తోందని, గూగుల్ ఏఐ ల్యాబ్ ఆ దిశగా మరో మైలురాయిగా నిలుస్తుందని వైస్ చాన్స్‌రల్ తెలిపారు.

## ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటించాలి



నిజాంపట్నం, జూన్ 2, ప్రభాతవార్తః వానాకాలం ప్రారంభం అవుతున్నందున నీటి నిల్వలు పెరిగి దోమలు పెరుగుతాయని డాక్టర్లు నాగార్జున, వెంకటకిషోర్‌లు తెలిపారు. మలేరియా మాసోత్సవాలలో భాగంగా మంగళవారం ప్రజలకు అవగాహన కలిగేలా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దోమల నివారణకు ప్రతి శుక్రవారాన్ని డ్రైడేగా పాటించాలని ఆయన ప్రజలను కోరారు. దోమల నివారణ వల్ల వర్షాకాలంలో ఫైలేరియా, మెదడువాపు, డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా ఉంటాయన్నారు. జ్వరం వచ్చిన వెంటనే రక్తపరీక్ష చేయించుకోవాలని కోరారు. ప్రజలు సహకరించాలని వారు సూచించారు.

## మంత్రి అనగాని డైవర్షన్ పాలిటిక్స్ విచారకరం:పీటా నాగమోహన్‌కృష్ణ



రేపల్లె, జూన్ 2, ప్రభాతవార్త:నంధ్యాల జిల్లాలో వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహం తల తీసేసిన ఒక యువకుడి వ్యవహారంపై రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ చేస్తున్న విమర్శలను తీవ్రంగా ఖండిస్తున్నామని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రేపల్లె నియోజకవర్గ సమన్వయకర్త పీటా నాగమోహన్‌కృష్ణ చెప్పారు.మంగళవారం రేపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఏ సాక్ష్యంతో మంత్రి అనగాని సత్యప్రసాద్ వైఎస్ఆర్ కాం గ్రెస్ పార్టీకి ఆపాదిస్తూ ఏ విధంగా విమర్శిస్తున్నారో ఆలోచించుకోవాలని సూచించారు.ఒక నాయకుడి విగ్రహంపై జరిగిన దుశ్చర్యను ఖండించాల్సిందిపోయి వైసీపీ వాళ్ళే అందుకు కారకులని డైవర్షన్ పాలిటిక్స్‌కు మంత్రి అనగాని తెరలేపటం శోచనీయమన్నారు.విగ్రహం తల తొలగించిన వ్యక్తిపై ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు.ఎల్లకాలం కూటమి ప్రభుత్వం ఉండదని అధికార పక్షం గ్రహించాలని నాగమోహన్‌కృష్ణ స్పష్టం చేశారు.కూటమి ప్రభుత్వం ఎన్నో హామీలు ఇచ్చి రెండేళ్ళ పాలన పూర్తిచేసుకున్న సందర్భంగా వాటిని అమలు చేయకపోగా అబద్ధాలతో కాలం గడుపుతున్నదని ఆయన ఆరోపించారు. కూటమి ప్రభుత్వం వైఖరిని ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని తెలిపారు.ఈ నెల 4వ తేదీ వైసీపీ అధిష్టానం నిర్ణయం ప్రకారం వెన్నుపోటుకు రెండేళ్ళు కార్యక్రమం ద్వారా ప్రతి మండలంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన బాండ్లు,మ్యానిఫెస్టో మీద ప్రజలను చైతన్యం చేసేందుకు ధర్నా నిర్వహిస్తున్నటు ఆయన వివరించారు.ఈ నెల 8వ తేదీ కూటమి వైఫల్యాలపై సభ నిర్వహిస్తామని చెప్పారు.ఈ నెల 12వ తేదీ నియోజకవర్గ స్థాయిలో భారీ ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని ఆయన వెల్లడించారు.ఈ ఆందోళన కార్యక్రమానికి వైసీపీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు రేపల్లెకు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.

## సేంద్రీయ ఎరువుల వినియోగంపై అవగాహన



రేపల్లె, జూన్ 2, ప్రభాతవార్త:భూమి సారాన్ని రక్షించుకునేందుకు సేంద్రియ ఎరువుల వినియోగం,పంటల మార్పిడి విధానం,నేల పరీక్షల ప్రాముఖ్యత వంటి అంశాల పట్ల రైతులు అవగాహనతో ఉండాలని రేపల్లె మండల వ్యవసాయ శాఖ అధికారి అవ్వారు మహేష్‌బాబు కోరారు.మంగళవారం మండలంలోని అరవపల్లి గ్రామంలో ఖేత్ బచావ్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రసాయనిక ఎరువులు,పురుగు మందులను అధికంగా వినియోగిస్తే నేల సారం తగ్గిపోతుందని పర్యావరణ కాలుష్యం,వ్యవసాయ వ్యయం పెరగడం వంటి నష్టాలు ఏర్పడతాయని చెప్పారు.ప్రభుత్వం అమలు చేస్తున్న ఎరువుల పంపిణీ విధానాలు,ప్రయోజనాలు,పారదర్శకత గురించి ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో ఎఇవో సుమంత్,రైతు సేవా కేంద్రం సిబ్బంది,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజారోగ్య పరిరక్షణకు చర్యలు

### :మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు

రేపల్లె, జూన్ 2, ప్రభాతవార్త:పట్టణంలో ప్రజారోగ్య పరిరక్షణకు చర్యలు తీసుకుంటున్నామని మున్సిపల్ కమిషనర్ కాకర్ల సాంబశివరావు చెప్పారు.మంగళవారం పురపాలక సంఘంలోని 13వ వార్డులో మురుగునీటి పారుదల కాల్వల పూడికతీత పనులను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన కాల్వల్లో పేరుకుపోయిన చెత్తా చెదారాన్ని తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దామని తెలిపారు.వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని పట్టణంలో ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా దోమలు వ్యాప్తి చెందకుండా ముందస్తు చర్యలు చేపట్టామని చెప్పారు.పట్టణంలో ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమం ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నదని కమిషనర్ సాంబశివరావు వివరించారు.ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమానికి సంబంధించి సిబ్బందికి తగిన సూచనలిచ్చారు.ఈ కార్యక్రమంలో శానిటేషన్ అధికారులు,పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## కర్లపాలెం మండలంలో పడగవిప్పిన అక్రమ ఇసుక తవ్వకాలు

### కన్నెత్తి చూడని ప్రభుత్వ అధికారులునిద్రవస్తలో రెవెన్యూ, పోలీస్, మైనింగ్



కర్లపాలెం. మే 2. ప్రభాతవార్త:కర్లపాలెం మండలం లో అక్రమ ఇసుక తవ్వకాలు పడగవిప్పింది. మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ప్రొక్లైన్లు ట్రాక్టర్లతో యదేచ్ఛగా ఇసుకను తవ్వుతున్న కనీసం ఏ అధికారి కూడా పట్టించుకున్న పాపాన పోలేదు మురుగు కాలువలు పంట కాలువలు పచ్చని పొలాలను సైతం వదలకుండా మట్టిని తరలిస్తున్న కూడా పోలీస్ రెవెన్యూ మైనింగ్ వ్యవస్థలు నిద్రవస్థలో ఉన్నాయి కనీసం ఒక్కరిపై కూడా దాడి చేయకపోవడం గమనార్హం. అంతేకాకుండా మాకు పైనుంచి పర్మిషన్ వచ్చింది మేము ఇసుక తోలుకుంటామని అధికార పార్టీకి చెందిన నేతలు తెగబడి పోయారు ఒకటే రెండు కి రైతులు ఫిర్యాదు చేసిన కూడా ఆ ఫోను స్థానిక స్టేషన్కు వెళుతుంటే వారు కనీసం పట్టించుకోవటం లేదు దీంతో రైతులు ఎవరికి ఫిర్యాదు చేయాలో తెలియక తలలు కొట్టుకుంటున్నారు అక్రమ ఇసుక తవ్వకాల వల్ల పక్కన ఉన్న రైతులు ఎంతో ఇబ్బంది పడుతున్నప్పటికీ ఆ బాధలను పట్టించుకున్న వారు లేరు మండల పరిధిలోని పేరలి తుమ్మలపల్లి పెదపులుగువారిపాలెం, గణపవరం, కర్లపాలెం,యాజలి, బుద్దాం తదితర గ్రామాల్లో ప్రతి రోజు పగలు, రాత్రి యంత్రాలతో ఇసుక తవ్వకాలు చేస్తున్నారు. తుమ్మలపల్లి లో పొన్నాల కాలువను పూడ్చివేసి మురుగు నీరు పారుదల లేకుండా చేసి ఇసుకను తవ్వేస్తున్నారు. అయినా అధికారులు పట్టించుకోవటం లేదు. దీనిపై వెంటనే జిల్లా అధికారులు స్పందించాలి అని రైతులు కోరుతున్నారు

భూసేకరణ వేగవంతం చేయండి

## జులై 10 నాటికి రైల్వే అండర్ బ్రిడ్జిల డీపీఆర్థ్ సిద్ధం కావాలి

### తీర ప్రాంత భూములపై సమగ్ర నివేదిక ఇవ్వండి

### పీజీఆర్ఎస్‌ఖి అర్జీల పునరావృతానికి తావుండకూడదు

### రెవెన్యూ అధికారుల సమీక్షలో జిల్లా కలెక్టర్ ఆదేశం




బాపట్ల, జూన్ 2. ప్రభాతవార్త ప్రతినిధి:జిల్లాలో వివిధ ప్రభుత్వ ప్రాజెక్టులు, అభివృద్ధి పనులకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియను రెవెన్యూ అధికారులు అత్యంత వేగంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ వేదికగా అభివృద్ధి కార్యక్రమాలు, భూసేకరణ పురోగతిపై రెవెన్యూ అధికారులతో ఆయన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. భూసేకరణ ప్రక్రియలో ఎలాంటి జాప్యాన్ని సహించేది లేదని స్పష్టం చేశారు. చట్ట నిబంధనలకు లోబడి భూసేకరణ సకాలంలో పూర్తి చేసినప్పుడే ఆశించిన అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.

54 రైల్వే అండర్ బ్రిడ్జిలు.. 124 ఎకరాల భూసేకర

జిల్లాలో రవాణా సౌకర్యాల మెరుగుదలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు.ఇందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా 54 రైల్వే అండర్ బ్రిడ్జిలు మంజూరయ్యాయని, వీటికి తోడు ఇతర అభివృద్ధి పనుల కోసం మొత్తం 124 ఎకరాల భూమిని సేకరించాల్సి ఉందన్నారు. భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేసి, జులై 10వ తేదీ నాటికి సమగ్ర ప్రాజెక్టు నివేదికలను సిద్ధం చేయాలని ఆర్డీవోలను ఆదేశించారు. అలాగే ఎస్టీపీ నిర్మాణానికి అవసరమైన భూమిని వెంటనే కేటాయించాలన్నారు.

తీర ప్రాంతంలో ల్యాండ్ బ్యాంక్ ఏర్పాటు

పర్యాటక రంగంలో బాపట్ల జిల్లా వేగంగా దూసుకుపోతోందని, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని తీర ప్రాంత భూములపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు మార్గదర్శనం చేశారు. సముద్ర తీరం నుంచి రెండు కిలోమీటర్ల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు భూముల వివరాలను సేకరించి, సంక్షి ప్త నివేదికను సమర్పించాలన్నారు. అనంతరం ఆయా ప్రాంతాల్లో సమగ్రమైన ఖల్యాండ్ బ్యాంక్‌ఖి ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రెవెన్యూ రికార్డుల్లో అటవీ భూములు, జంగిల్ భూములు, మడ అడవులు, చిట్టడవులు, తోపులు అని ఎక్కడెక్కడ నమోదై ఉందో ఆ వివరాలన్నింటినీ నిశితంగా సేకరించాలన్నారు. తీర ప్రాంతంలో పెద్ద ఎత్తున ప్రాజెక్టులు, పరిశ్రమలు వచ్చే అవకాశాలు ఉన్నందున, అధికారులు చిత్తశుద్ధితో బాధ్యతాయుతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

## జనగణన ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలి



బాపట్ల. మే02. ప్రభాతవార్త ప్రతినిధి జనగణన ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. రెవిన్యూ తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో మంగళవారం ఆయన స్థానిక కలెక్టరేట్ నుంచి వీక్షణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూజనగణన తొలి విడత ప్రక్రియ ఐదవ తేదీతో ముగుస్తున్నందున వేగంతో సమర్థంగా నిర్వహించాలన్నారు. తాళాలు వేసి ఉంచిన గృహాలు, వలసలు వెళ్లిన వారి గృహాలు పున పరిశీలించుకోవాలన్నారు. ప్రత్యేక సంక్షి ప్త సవరణ ఓటర్ల జాబితా తయారీలో జరుగుతున్న సర్వే, జనగణన సర్వే ఒకేలా ఉండాలన్నారు. బి ఎల్ ఓ లు పదోన్నతి, డిప్యూటేషన్ ప్రక్రియ కలెక్టర్ అధీనంలోనే ఉండాలన్నారు. ప్రతి బిఎల్వోలు పక్కాగా వారికి కేటాయించిన విధుల్లో వారు ఉండాలన్నారు. వర్క్ షాపులు నిర్వహించాలని, ఈకేవైసీ ప్రక్రియ, సర్వే సమర్థంగా చేపట్టాలన్నారు. ఆర్ ఓ ఆర్ కేసులు 77 నమోదు కాగా, వాటి పరిష్కారానికి అధికారుల చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎన్నికల విభాగానికి సంబంధించిన బిఎల్ఓ లు, ఉప తహసిల్దార్ లను కలెక్టర్ అనుమతి లేకుండా డిప్యూటేషన్ పంపరాదని సూచించారు. రెవిన్యూ లో పలు అంశాలపై ఆయన సమీక్షి ంచారు. నిర్దేశించిన గడువులోగా ఎప్పటికప్పుడు పురోగతి కనిపించాలన్నారు.ఈ సమావేశంలో డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, ఆర్డీవోలు గ్లోరియా, లవన్న, శ్రీదేవి, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు ఎస్ కె షఫీ, తహసిల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

## నో హెల్మెట్ నో ఫ్యూయల్థ్ నిబంధనను పాటించాలి

### ప్రమాదాల నివారణకే శిరోరక్ష - ప్రాణ రక్ష

### బాపట్ల డీఎస్పీ సి.హెచ్. చంద్రమోళి పిలుపు



బాపట్ల, జూన్ 2: ప్రభాత వార్త. ప్రతినిధి:ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించడాన్ని భారంగా కాకుండా ఒక బాధ్యతగా భావించాలని బాపట్ల డీఎస్పీ సి.హెచ్. చంద్రమోళి పిలుపునిచ్చారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి సురక్షి త ప్రయాణం సాగించాలన్నారు. మంగళవారం ఆయన ప్రభాతవార్త ప్రతినిధులతో మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల్లో హెల్మెట్ లేకపోవడం వల్లే అత్యధికంగా ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక చిన్న నిరక్ష ్యం ఒక కుటుంబానికి తీరని విషాదాన్ని మిగుల్చుతుందని హెచ్చరించారు.

జరిమానాలకు భయపడి కాదు.. మీ కుటుంబం కోసం, మీ ప్రాణ రక్షణ కోసం ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలన్నారు.

## మాజీ సైనికుల సంక్షేమానికి సహకరించండి

### వైకాపా కేంద్ర కార్యాలయ ప్రముఖులతో తాండ్ర సాంబశివరావు భేటీ

కర్లపాలెం. మే 2. ప్రభాతవార్త:ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా ఉన్న మాజీ సైనికులు, వారి కుటుంబ సభ్యుల సంక్షేమానికి అవసరమైన పూర్తి సహాయ సహకారాలు అందించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు కోరారు. రాష్ట్ర శాసనసభ మాజీ ఉపసభాపతి శ్రీ కోన రఘుపతి సూచనల మేరకు.. మంగళవారం తాడేపల్లిలోని వైకాపా కేంద్ర కార్యాలయంలో ఆ పార్టీ ప్రముఖులను ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వైకాపా నేతలు సజ్జల రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, నర్సరావుపేట మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిలను కలిసి మాజీ సైనికుల సమస్యలను, సంఘం తరపున చేపట్టాల్సిన పలు సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. మాజీ సైనికుల సంక్షేమానికి సంబంధించిన వివిధ అంశాలపై తమ పరిధిలో సానుకూలంగా స్పందించి, తగిన తోడ్పాటు అందించాల్సిందిగా ఈ సందర్భంగా వారికి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల అసోసియేషన్ అధ్యక్షులు పుట్టా ఆదిశేషా రెడ్డి, ఉపాధ్యక్షులు చలికొండ వెంకట కృష్ణారావు, పల్నాడు జిల్లా అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ సత్యానారాయణ రెడ్డి, సీనియర్ మాజీ సైనికులు బీరం భాస్కర్ రెడ్డి, రాయపూడి శ్రీనివాసరావు, కె.రాంబాబు,మోహనాచారి, కరీముల్లా పాల్గొన్నారు.

## విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలి

రేపల్లె, జూన్ 2, ప్రభాతవార్త: విద్యార్థుల ఆరోగ్య ప్రమాణాలను దృష్టిలో ఉంచుకుని పోషక విలువలతో కూడిన మధ్యాహ్న భోజనం అందించాలని రేపల్లె మండల విద్యాశాఖ అధికారి కేసనశెట్టి సురేష్ చెప్పారు.మంగళవారం పట్టణంలోని ఆంధ్రరత్న మున్సిపల్ ఉన్నత పాఠశాలలో పిఎం పోషణ,డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాల అమలుపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకం తయారీలో నాణ్యత,జాగ్రత్తలను పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంఇవో కె.రత్నశ్రీధర్,డేటా ఎంట్రీ ఆపరేటర్,సిఆర్‌పిలు,

